శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త - వైద్యం** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించి, కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా సీఎం ఈ పర్యటనను చేపట్టారు. ఈనెల 11,12వ తేదీలలో న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొననున్నారు. దేశ ఆర్థిక ప్రగతి, పారిశ్రామికాభివృద్ధిపై ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక దిగ్గజాలతో ఆయన చర్చలు జరపనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదలపై పలువురు కేంద్ర మంత్రులతో సీఎం సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి వెంట పలువురు ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు కూడా పాల్గొన్నారు.

## కండలేరులో 42.350 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే 11, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయానికి 42.350 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనిల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 80 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 430 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 710 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1270 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# సుపరిపాలన కోసమే మహానాడు.. నెల్లూరులో చారిత్రక ఘట్టం!

- 250 ఎకరాల్లో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు
- ముగింపు సభకు 7 లక్షల మంది.. 6 వేల బస్సుల రాక
- ప్రజా సమస్యలపైనే కీలక తీర్మానాలు.. స్వయంగా పర్యవేక్షించిన మంత్రులు
- మంత్రి నారాయణ



**కొడవలూరు, మే 11ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన, మెరుగైన సుపరిపాలన అందించడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ ˇమహానాడ్తును ఈసారి నెల్లూరు వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో మే 27, 28, 29 తేదీల్లో జరగనున్న ఈ భారీ వేడుకల ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ సోమవారం స్వయంగా పరిశీలించారు. 250 ఎకరాల విస్తీర్ణంలో సాగుతున్న పనులను అణువణువూ చుట్టేసిన మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏర్పాట్లపై సమగ్ర వివరాలను వెల్లడించారు.

❍ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందేలా చేయడమే ఈ మహానాడు ముఖ్య ఉద్దేశం. నెల్లూరు చరిత్రలో నిలిచిపోయేలా ఈ పసుపు పండుగను నిర్వహిస్తున్నాం. ఈ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 6 వేల బస్సులు వచ్చే అవకాశం ఉంది. దానికి తగ్గట్లుగా ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన భారీ పార్కింగ్ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే డీజీపీతో మాట్లాడటం జరిగింది.

❍ మే 27, 28 తేదీల్లో ప్రజల నుండి వచ్చిన విన్నపాలు, ప్రజా అవసరాలపై సుదీర్ఘంగా చర్చించి రాజకీయ తీర్మానాలు చేస్తాం. ఆ తీర్మానాలను ప్రభుత్వానికి పంపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం. ఇక మే 29న జరిగే భారీ ముగింపు బహిరంగ సభకు 28 జిల్లాల నుండి దాదాపు 7 లక్షల మంది కార్యకర్తలు, అభిమానులు తరలివస్తారని అంచనా వేస్తున్నాం. మే 13న మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి రాష్ట్ర స్థాయి నాయకులు, కమిటీ సభ్యులు ఇక్కడికి చేరుకుని భోజనం, రవాణా వసతులపై తుది నిర్ణయం తీసుకుంటారుఖిఖి అని మంత్రి వివరించారు.

❍ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి నారాయణకు ఉన్న భారీ సభల నిర్వహణ అనుభవంతో ఈ మహానాడును దిగ్విజయం చేస్తామన్నారు. కార్యకర్తలందరూ దీనిని ఒక ˇఇంటి పండుగ్గలా భావించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో తొలిసారి మహానాడు నిర్వహించే అవకాశం ఇచ్చిన చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి, ప్రాంగణ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, గిరిధర్ రెడ్డి, రాజానాయుడు, కళ్యాణ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, విజేతా రెడ్డి, కపిర రేవతి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం

- వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- ప్రతి అర్జీని జాప్యం లేకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి
- పరిష్కార వేదికకు 295 అర్జీలు - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త:** అర్జీదారులు సంతృప్తి చెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగ శేఖర్, ఐటిడిఎ పీఓ శ్రీనివాసరావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు.వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ప్రతిరోజూ తమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రతి అర్జీని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకానిపై మరో కేసు నమోదు



**పొదలకూరు, మే 11, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరు జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై కేసుల నమోదు పర్వం ప్రారంభమైయ్యింది. మరో మాసం కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో దాదాపు 25 కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. జిల్లా అధ్యక్షుడుగా కాకాణి ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఏదో ఒక కారణం చూపిస్తూ కేసులు పెడుతున్నారని వైసిపి ఆరోపణ చేస్తోంది. ఏది ఏమైనా తాజాగా ఓ రైతు విద్యుత్ కనెక్షన్ విషయంలో పొదలకూరు విద్యుత్ ఏఈ లంఛం తీసుకుని మరీ పని చేయకుండా తెలుగు దేశం నాయకులతో చెప్పియమని చెప్పటంతో ఈ విషయం కాస్త బయటకు పొక్కింది. వైసిపి శ్రేణులపై కక్ష సాధిస్తున్న తెలుగు దేశం నాయకుల తీరు పట్ల విద్యుత్ శాఖ ఏఈ అవినీతి పట్ల నిరసిస్తూ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. న్యాయం అడిగిన బాధితుడిని ఎటువంటి రిపోర్టులు లేకపోయినా పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హనీఫ్ తీవ్రంగా కొట్టి బెదిరించి కొట్టడాన్ని వీడియో తీసి ఆయన్ను ఆదేశించిన టిడిపి శ్రేణులకు పంపి ఎస్ఐ అవాచికంగా వ్యవహరించాడని ఆరోపణతో కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసిపి శ్రేణులతో కలిసి స్టేషన్ ముందు నడి రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులు విచారణ జరిపిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కానీ దురుసుగా వ్యవహరించిన ఆ ఎస్ఐ పై విచారణ ఏమైందో తెలియదు కానీ నిరసన వ్యక్తం చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులపై ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించారంటూ తాజాగా ఎస్ఐ మరో కేసును నమోదు చేసారు. ఈ విషయమై సర్వత్రా కేసు విషయం చర్చనీయాశమైయింది.

## రాష్ట్రస్థాయి టాపర్‌కు కమీషనర్ అభినందన




**దుత్తలూరు మే 11 ప్రభాతవార్త** స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్ధిని సిహెచ్ కరీనా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 594 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చడంతో సోమవారం మంగళగిరి విద్యాభవన్‌లో రాష్ట్ర పాఠశాల విద్యాకమీషనర్ తమీమ్లన్సా రియా ఆదర్శ పాఠశాలల జాయింట్ డైరక్టర్ తాహెర సుల్తానలు అభినందనలు తెలిపి సన్మానించి మెంమోటోలు అందజేశారు. అలాగే పాఠశాల ప్రిన్సి ఫల్ సైమన్రావు, విద్యార్ధిని తండ్రి ఖాజా రహంతుల్లిను సన్మానించి అభినించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# సింహవాహనంపైన కామాక్షితాయి



**బుచ్చి మే 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో కొలువై వున్న శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సింహవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారికి సింహవానం అత్యంత ప్రీతిపాత్రమైనది. అమ్మవారు సింహవాహనంపైన రాక్షసులను సంహరించింది. సింహవాహనం రౌద్రానికి ప్రతీక ఈ అలంకారంలో అమ్మవారు గ్రామోత్సవంలో పర్యటిస్తే గ్రామంలోని దుష్ట శక్తులన్ని పారిపోతాయని పురాణాలు చెబుతున్నాయి. సింహవాహనంలో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. గ్రామోత్సవంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు కందికట్టు కామేశ్వరరావు కుమారులు కందికట్టు శివకుమార్, కందికట్టు సుబ్బారా వు,కందికట్టు వెంకటరమణయ్య, .ఉదయం తిరుచా ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయక్తలుగా కీర్తి శేషులు శ్రీశైలం రామమూర్తి కుమారులు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## మర్రిపాడు మండలం చివరి భూమి వరకు నీరు ఇవ్వడమే లక్ష్యం

- రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి "ఆనం"





**మర్రిపాడు, మే 11, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామంలో సోమవారం శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ల్లవోలు పంచాయతీలో 25లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైలెవల్ కెనాల్ రూపకల్పన జరుగుతోందని దానిన తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. గత పదేళ్ళలో మర్రిపాడు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు పదిరూపాయలు కూడా హైలెవల్‌కెనాల్‌కోసం ఖర్చు చేయలేదన్నారు. పదేళ్ళ క్రితం తాను ఎలా ప్రారంభించానో ఇప్పటికీ అలాగే ఉందన్నారు. మళ్ళీ ఇప్పుడు తన హయాంలోనే పనులు మొదలయ్యాయన్నారు. భూసేకరణ పనులు జరుగుతున్నాయని, కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. రెండేళ్ళలో హైలెవల్ కెనాల్ పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగునీరు, తాగునీరు అందించడమే సంకల్పంగా పనిచేస్తున్నా మన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుకుంటూ ఒక స్పష్టమైన విధానంతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. పల్లవోలు గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం మహాభాగ్యమన్నారు. ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ధూపదీప నైవేధ్యం స్కీం ద్వారా ఈ ఆలయానికి ప్రతినెల 10వేల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. హిందూధర్మం, సనాతన ఆచార వ్యవహారాలను ఆలయ మర్యాదలను కాపాడుతూ ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ కోసం సిఎం చంరదబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ పనిచేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను తమ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుదన్నారు. పెద్ద ఎత్తున సామాజిక పెన్షన్లు పంపిణీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం వంటి ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అండగా నిలిచేందుకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మర్రిపాడు మండలంలో 144 కుటుంబాలకు 1.30కోట్ల రూపాయలకు పైగా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. సోమవారం మండలంలో ముగ్గురు లబ్ధిదారులకు సిఎం రలీఫ్ ఫండ్ ద్వారా 2.47లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పల్లవోలు గ్రామంలో 25లక్షలతో నిర్మించిన 5సిమెంటు రోడ్లను ప్రారంభించామన్నారు. గిరిజనులకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాల కోసం సర్వే చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిస్థలం ఇచ్చి ఇల్లు నిర్మాస్తామన్నారు. గ్రామంలో మట్టిరోడ్డు ఉండకూడదని, అన్ని రోడ్లను సిమెంటు రోడ్లుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఎఎంసి చైర్మెన్ ఎ.జనార్ధన్‌నాయుడు, రాష్ట్ర ఆఫ్కో డైరెక్టర్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ డి.గంగాధర్ యాదవ్, టిడిఇప మండల నాయకులు భీమవరం పిఎసిఎస్ అధ్యక్షుడు యర్రమల చిన్నారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## వైద్యశాలను తనీఖి చేసిన డిఐఓ



**దుత్తలూరు మే 11 ప్రభాతవార్త** దుత్తలూరులోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని సోమవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని డాక్టర్ ఉమామహేశ్వరి తనీఖి చేశారు. ఈ సందర్భంగా వైద్యశాల పరిసరాలు,టీకాలు భద్రపరచు గది ఫార్మసీ గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ కాలం క్రమం తప్పకుండా అందించాలన్నారు. వైద్యశాల వైద్యధికారి డాక్టర్ అయూబ్సర్‌ని అడిగి వైద్య సౌకర్యాలు సమస్యల గురించి ఆరా తీశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి నారాయణ

- అగ్నిప్రమాద బాధితురాలికి అండ
- వారం రోజుల్లోనే ఇంటి మరమ్మత్తు చేస్తానని భరోసా
- కార్యకర్త కష్టంలో నేనున్నాను అని నిలిచిన మంత్రి
- షేక్ జరినా కుటుంబానికి ఆర్థిక సాయం
- అగ్ని ప్రమాద బాధితులకు తక్షణ ఉపశమనం
- మంత్రి చొరువతో ముందుకు వచ్చిన ఎన్‌సీసీ గ్రూపు



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని 52వ డివిజన్ రైలు వీధిలో అగ్ని ప్రమాదానికి గురైన టీడీపీ మహిళా కార్యకర్త షేక్ జరినా కుటుంబాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని, నష్టపోయిన గృహోపకరణాలను పరిశీలించిన మంత్రి ఆ కుటుంబానికి ధైర్యంచెప్పారు. మంత్రి చొరువతో ఎన్‌సీసీ గ్రూపు ఆ ఇంటి మరమ్మత్తు బాధ్యతలను స్వీకరించింది. కేవలం వారం రోజుల్లోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. తక్షణ ఉపశమనం కింద మంత్రి తన వంతుగా రూ.20వేలు ఆర్థిక సాయం అందించగా, ఆయన స్ఫూర్తితో స్థానిక టీడీపీ నేతలు మరో రూ.15వేలు సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో ఇళ్లు కోల్పోయిన వారికి నెలరోజుల్లోనే పనర్నిర్మించి ఇచ్చామని, నగర అభివృద్ధికి ప్రభుత్వంపై భారం పడకుండా తన స్నేహితులు, పూర్వ విద్యార్థుల సహకారంతో సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తున్నామని తెలిపారు. గ్రీన్ సిటీ ప్రాజెక్టును కూడా ప్రభుత్వ నిధులు లేకుండానే విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువే చేసి చూపిస్తామన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ టీడీపీ మహిళా నేత షేక్ జరినా ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైన ఘటనలో మంత్రి నారాయణసార్ చూపిన ఉదారత అభినందనీయమని కొనియాడారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి నేనున్నాను అనే భరోసా కల్పించారని తెలిపారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలుస్తూ, అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి తన మానవత్వంతో అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కమీషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాతఅశోక్, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరక్టర్ కపిర శ్రీనివాసులు, జిల్లా టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, కార్పొరేటర్ అస్మా మొహిద్దిన్,ప్రెసిడెంట్ వెంకయ్యయాదవ్, కోక్లస్టర్ ఇక్బాల్, జనరల్ సెక్రటరీ మొహియుద్దిన్, వైస్ ప్రెసిడెంట్ ఆఫ్జల్, స్థానిక టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్ధే లక్ష్యం

- కోడూరులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శ్రీకారం



**తోటపల్లి గూడూరు, మే 11, ప్రభాతవార్త:** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు మేజర్ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను, సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముక్కంటి అమ్మ గిరిజన కాలనీలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా, దేశ అభివృద్ధి కోసం ప్రజలు ఇంధన వినియోగాన్ని తగ్గించుకోవాలని, అవసరమైన మేరకే బంగారం కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి సూచించారు. దేశ ఆర్థిక బలోపేతానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు వీరబోయిన గంగాధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కొణతం రఘుబాబు పాల్గొని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌహతికి బయలుదేరిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

: ఘనంగా వీడ్కోలు పలికిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సోమవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి అస్సాంకు బయలుదేరారు. గౌహతిలో జరగనున్న నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయం వద్ద నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రికి, లోకేష్‌కి ఘనంగా వీడ్కోలు పలికారు. అస్సాం లో బిజెపి నూతన ప్రభుత్వ ఏర్పాటు వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి బృందానికి ఎంపీ వేమిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీ పర్యటనను ముగించుకుని ప్రత్యేక విమానంలో గౌహతికి వెళ్లిన ముఖ్యమంత్రి, అక్కడ కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

## తోహిద్ జ్ఞాపకార్థం ఆత్మకూరులో రక్తదాన శిబిరం




**ఆత్మకూరు, మే11, ప్రభాతవార్త:** ఆత్మకూరు మాజీ కౌన్సిలర్ గౌసబాషా కుమారుడు తోహిద్ రోడ్డు ప్రమాదంలో చనిపోయి మే 11వ తేదీ సోమవారానికి రెండు సంవత్సరాలు పూర్తయింది. ఈసందర్భంగా ఆయన జ్ఞాపకార్థం తోహిద్ స్నేహితులు సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో అధికంగా యువత పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వారు 250మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తోహిద్‌ను గుర్తుచేసుకొని వారి స్నేహితులు కన్నీరు మున్నీరయ్యారు.

## ప్రభుత్వం భూముల కబ్జాలపై వినతిపత్రం అందజేసిన బిజెపి



**కావలి, మే 11 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలో కోట్లాది రుపాయల విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలని, గ్యాస్ సిలిండర్ బుక్కింగ్‌లో ఎదరవుతున్న ఇబ్బందులను తొలగించాలని బిజెపి ఒకటవ పట్టణ శాఖ అధ్యఓఉలు మంద కిరణ్‌కుమార్ అధ్యఓతన జనతావారధి కావలి డివిజన్ కన్వీనర్ జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో జనత వారదిలో వచ్చిన వినతులను సోమవారం ఆర్డీఓ ఎలీసాని కలిసి అందజేశారు. అనంతరం బ్రహ్మానందం మాట్లాడుతూ ముసునూరులోని అయ్యప్పగుడి సమీపంలో సర్వేనెంబర్ 911,911/2లో రూ.3కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పాట్లగూ విక్రయిస్తున్నారని తదెలిపారు. అదే విధంగా అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు జరపడం వెనుక ఉన్న పెద్దల హస్తంపై విచారణ జరపాలని కోరారు. మందాటి చెరువు, రాళ్ళగుట్ట పొరంబోకు స్థలాలు వరద కాలువలను ఆక్రమించడం వల్ల భవిష్యత్తులో పట్టణానికి వరద ముప్పు పొంది ఉందని తక్షణమే ఆక్రమణలు తొలగించాలని కోరారు. గ్యాస్ వినియోగదారులకు పట్టణ నిబంధనల ప్రకారం 25రోజులకు బుకింగ్ సౌకర్యం కల్పించాల్సి ఉండగా ఏజెన్సీ జలదంకిలో ఉందనే సాకుతో 45రోజులకు పొడిగించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే గడువును 25రోజులకు తగ్గించాలని కోరారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో అదికారులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నిగంటి సీనయ్య,పట్టణ కార్యదర్శి మట్ట మల్లికార్జున, బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి దేవాండ్ల రాకేష్, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హుండి లెక్కింపు

**చిల్లకూరు, మే 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలవకొండ గ్రామంలో కొండపై వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం ఆలయ చైర్మన్ కందల అర్చన ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 2 లక్షల 72 వేల 560 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవి కృష్ణ, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుడ్డ సంచులు పంపిణీ చేసిన జాగో సేవాసంస్థ



**కావలి, మే 11 ప్రభాతవార్త :** పట్టణంలోని రైతుబజార్ వద్ద జాగో స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు షేక్,జమీర్ ఆధ్వర్యంలో సోమవారం గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పట్టణ వన్‌టౌన్ ఎస్ఐ మహమ్మద్ ఖాసీం, పట్టణ జనసేన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటే వ్వర్లు, జాగో స్వచ్ఛంద సేవా సంస్థ శ్రేయాబి.లాషులు, నాయబ్ రసూల్‌లు పాల్గొన్నారు. ప్రజలు మార్కెట్‌కు వచ్చేటప్పుడు ఖచ్చితంగా ఈగుడ్డసంచులు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యురాలు, జి.కళ్యాణి, రహీం చారిటబుల్ ట్రస్ట అధ్యక్షులు అబ్దుల్ అలీమ్, హ్యాపి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాష, లక్‌సత్తా కార్యకర్తల ఎం.మాలకొండారెడ్డి, జనవిజ్ఞాన వేదిక కార్యకర్త రజని, జాగో సెక్రటరీ షేక్ అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యేను కలిసిన ప్రజాప్రతినిధులు



**కావలి, మే 11 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో నిర్వహించిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనివాసంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది. నివాసానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పరస్పరం ఆప్యాయంగా మాట్లాడుకొన్నారు.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**దగదర్తి, మే 11, ప్రభాతవార్త :** దగదర్తి మండల శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి ప్రతిభా పురస్కారం కార్యక్రమం జరిగింది. దగదర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు కేకే రాజగోపాల్, జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీమణి కందరాచార్యులు, రాష్ట్ర గౌరవ సలహాదారులు రమేష్‌బాబు, జడ్పీహెచ్ఎస్ దగదర్తి ప్రధానోపాధ్యాయుని సీహెచ్‌వీ మారుతి, జడ్పీహెచ్ఎస్ ఊచగుంటపాలెం ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాలాచార్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థుల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కట్టుబడిపాలెం ఉన్నత పాఠశాలలో జరిగింది. విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులపై కార్యక్రమం జరపడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ దగదర్తి మండల అధ్యక్షుడు రియాజ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, డివిజన్ కార్యదర్శి కిరణ్, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులు భరించలేకపోతున్నా న్యాయం చేయండి




**కావలి, మే 11 ప్రభాతవార్త :** అత్తింటి వేధింపులు అపై కేసులతో తన జీవితం చిన్నాబిన్నామైందని తనకు న్యాయం చేయాలని బాధితురాలు నాసిన వెంకమ్మ ఆవేదన చెందింది. సోమవారం స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె తన గోడును వెళ్ళబోసుకొంది. ఈ సందర్భంగా వెంకమ్మ మాట్లాడుతూ స్థానిక కొండాయిగారిపాలెంకు చెందిన తనకు మైనార్టీ తీరకుండానే బలవంతంగా 13ఏళ్ళకే పెళ్లి చేశారని తెలిపారు. అప్పటి నుంచి తన భర్త శివయ్య అలియాస్ తిరుపతిరావు అత్త శారధ్మ, మామ తిరుపతి తనను శారీరకంగా, మానిసికంగా వేధిస్తున్నారని కన్నీంటిపర్యాంతమైంది. నేరాలు మోపి జైలుకు పంపించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించింది. జైలునుంచి వచ్చిన తరువాత కూడా తన బిడ్డను చూసుకునేందుకు తనను అసభ్య పదజాలతో దూషించి ఇంటినుంచి గెంటివేశారని పేర్కొంది. తనకు ప్రాణహాని ఉందని పేర్కొంది. తన బిడ్డను తనకు అప్పగించాలని కోరింది. ప్రస్తుతం తాను కావలిలోని రోడ్డు పక్కన పండ్ల బండిని పెట్టుకొని జీవనం సాగిస్తున్నానని అక్కడికి వచ్చి వేదిస్తున్నట్లు తెలిపింది. తల్లిదండ్రులు ఎవరూ లేనినాకు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

## నేడే డయల్ యువర్ ఆర్టీసి డిఎం



**కావలి, మే 11 ప్రభాతవార్త :** నేడు ఉదయం 12గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసి కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రయాణీకుల తమ సమస్యలు, సూచనలు 9959225643కు ఫోన్‌చేసి తెలపాలని తెలిపారు. గత డయల్‌యువర్ డిఎం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలు దాదాపు అన్నింటిని పరిష్కరించామని తెలిపారు. డిపో పరిధిలో జలదంకి, కలిగిరి, బోగలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అశాకాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు.

## పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలి, మే 11 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన కందికట్టు నారాయణ వారి తల్లి స్వర్గీయ కందికట్టు హైమావతమ్మ 51వ వర్థంతి సందర్భంగా సోమవారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర ద్వారా స్థానిక మందాడి చెరువు కట్టకింద ఉన్న గిరిజన కుటుంబాలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ కందికట్టు నారాయణ గత కొన్ని రోజులుగా వారి తల్లి జ్ఞాపకార్థంగా సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేస్తూ దాతృత్వం చాటుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే నేడు కూడా పేదలకు భోజనం ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కందికట్టు నారాయణకు సంయుక్త సేవాసంస్థ ధన్యవాదాలు తెలిపారు. అలాగే వారి తల్లి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్తిస్తూ ఉన్నామని తెలిపారు.

## కలెక్టర్ ఆదేశాలను కూడా ఖాతరు చేయని రెవెన్యూ ఉద్యోగులపై చర్య తీసుకోవాలి




**నెల్లూరు కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త :** కలెక్టర్ ఆదేశాలను కూడా ఖాతరు చేయని రెవెన్యూ ఉద్యోగులపై చర్య తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ కోరారు. గత పది రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌కి బోధనలోని ఒక భూ సమస్యలపై అర్జీలు ఇవ్వగా దానిపైన స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించిన వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా బాధితులపై ఆరోపణలు చేయడం సరికాదని దీనిపైన తక్షణం జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకొని సంబంధిత బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా యంత్రాంగాన్ని మరోసారి కోరారు. సర్వేపల్లి మస్తానయ్య కు చెందిన భూమి సర్వే నెంబర్ 872/4లో 1 ఎకరా 60 సెంట్లు, 872/2లో 0.55 సెంట్లు మొత్తం 2.15 సెండ్ల భూమిని డిఫారం సర్వేపల్లి మస్తానయ్య అనారోగ్యంతో గత సంవత్సర కాలముగా మంచానికి పరిమితమై ఆ భూమి చేసుకోలేకపోవడంతో సంబంధిత భూమిలో ప్రక్క నేను ఉన్న భూమి యొక్క ఆసామి కొల్లూరు ఏసురత్నం ఈ భూమిని చదును చేసుకుని వారి భూమిలో కలిపి ఆక్రమించుకోవడం జరిగింది. దీనిపైన సంబంధిత అధికారులకు మండలంలో ఎన్నిసార్లు విన్నవించిన వారు తగిన చర్య తీసుకుని పోవడంతో ఈరోజు జిల్లా కలెక్టర్‌ని మరోసారి కలవడం జరిగిందని ఇప్పటికైనా కలెక్టర్ ఆదేశానుసారం ఆ భూమిని మస్తానయ్యకు అందజేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంత సిపిఐ నాయకులు సివిఆర్ కుమార్, సునీల్ వెంకటయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వై మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ రమణయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షాన్వాజ్ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సిరాజ్, సిపిఐ నగర నాయకులు జిలాని ఖాన్, బాధితులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మాకు సమస్య న్యాయం చేయండి కలెక్టర్ సార్

- చాగణం గ్రామానికి చెందిన ఒక రైతు ఆవేదన



**నెల్లూరు కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త :** డబ్బులు అప్పుగా ఇచ్చి అధిక వడ్డీతో బలవంతంగా మా పొలం స్వాధీనం చేసుకోవాలని చూస్తున్న వీపూరు ప్రశాంత్ రెడ్డి నుండి మాకు రక్షణ కల్పించాలని విచారించి మాకు న్యాయం చేయగలరని కోరుతూ నెల్లూరు జిల్లా కలెక్టర్ ను కలిసిన చాగణం గ్రామానికి చెందిన రాఘవరెడ్డి నెల్లూరు జిల్లా సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన మమ్మారెడ్డి విష్ణులక్ష్మీ , భర్త రాఘవరెడ్డి, అనువారులకు చాగణం, రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 125 ఏలో 50 సెంట్లు, 125బి లో 3 ఎకరాల 48 సెంట్లు,వారి కుమారుడు విద్యాసాగర్‌కు 124-2సిలో ఎకరా 86 సెంట్లు, భూమి కలదు, సదరు భూమిని కొన్ని ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు, వ్యవసాయం లో తీవ్ర నష్టాలు రావడంతో గూడూరు పట్టణం గాంధీనగర్‌కు సంబంధించిన వీపూరు ప్రశాంత్ రెడ్డి వద్ద 24 లక్షల రూపాయలు నగదు అప్పుగా తీసుకున్నామని మేము ప్రశాంత్ రెడ్డికి అసలు వడ్డీ కట్టిన రోజు మా పొలం తిరిగి మాకు ఇచ్చే విధంగా ఒక అగ్రిమెంట్ చేసుకుని మా భూమిని వీపూరు ప్రశాంత్ రెడ్డి అమ్మ సుదర్శనమ్మ పేరిట, ప్రశాంత్ తమ్ముడు శ్రీకాంత్ భార్య సుకీర్తి పేరిట 2018 ఏప్రిల్‌లో, 2018 ఆగస్టులో సేల్ డీడ్ చేయడం జరిగింది, అనంతరం 2022 లో 3,00,000 అక్షరాల మూడు లక్షల వడ్డీ, 2023 లో 50,000 వడ్డీ చెల్లించాము, కరోనా వైరస్ కారణంగా మరింత అనారోగ్యం పాలై మేము వడ్డీ లు కట్టలేము అని 2024లో పొలం అమ్మి వీపూరు ప్రశాంత్ రెడ్డికి అసలు వడ్డీతో సహా చెల్లిస్తాము అని సకల విధాలుగా ప్రయత్నం చేస్తున్నాము, కానీ విపూరు ప్రశాంత్ రెడ్డి అనువారు అందుకు ససేమెరా అంటూ కాలయాపన చేస్తూ ఇప్పుడు గత కొన్ని రోజుల నుండి మా పొలం ఆక్రమించుకుని ఒక కోటి 86 లక్షలు రూపాయలు ఇస్తేనే పొలం ఇస్తాను లేదంటే నేను స్వాదీనం చేసుకుంటాను అంటూ రోజూ మా పొలం లోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నాడనీ వీపూరు ప్రశాంత్ కు మేము తీసుకున్న నగదు కు వడ్డీతో సహా చెల్లిస్తాము,మేము ప్రశాంత్ వద్ద డబ్బులు కేవలం అప్పుగా మాత్రమే తీసుకున్నాము అనేందుకు రుజువుగా వీపురు ప్రశాంత్ మాతో మాట్లాడిన మాటల వాయిస్ రికార్డులు, మేము వడ్డీ చెల్లించిన విషయం ప్రశాంత్ స్వయంగా ఒప్పుకుంటూ వున్న విడియో వడ్డీ డబ్బులు కట్టాలని మా మీద వత్తిడి తెస్తున్న విడియోలు అన్నీ ఉన్నాయి. ఈ విషయానికి సంబంధిచి తమరు విచారించి వీపూరు ప్రశాంత్ భారీ నుండి మమ్మల్ని రక్షించగలరు అని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించామని రాఘవరెడ్డి తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు రూ.17.695 లక్షలు విడుదల

- ఉద్యానవన అధికారి ఆనంద్



**పొదలకూరు, మే 11, ప్రభాతవార్త :** పొదలకూరు మండల వ్యవసాయ అధికారి వి. ప్రతాప్ వ్యవసాయ శాఖ సిబ్బందికి వ్యవసాయకి ప్రస్తుతం వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై రైతులకు అందించుట జరుగుతున్నదని ఉద్యానవన అధికారి ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదలకూరు మండలంకి మొదటి విడతగా 17.695 లక్షలు రూపాయలు వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు విడుదల చేయుట జరిగిందన్నారు. రైతులు 15 తేదీ లోపు నమోదు చేసుకోవాలని, అదే విదంగా వ్యవసాయ పనిముట్లు అవసరమైన ఛాంపియన్ ఫార్మర్స్, రైతులందరు నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం లేదా 1బి, రైతులు గత మూడు పంట సీజన్లలో పంట నమోదు చేసుకొని ఉండాలన్నారు. జిఎస్‌డబ్ల్యూ నందు నమోదు చేసుకోవాలన్నారు. ట్రాక్టర్‌కి సంబంధించిన పరికరాలు కావలసిన రైతులు ఆర్ సి తప్పనిసరన్నారు. అదే విదంగా ఖరీఫ్ వరి పంట సాగు చేయు రైతులకు, నారుమడులు వేసిన రైతులకు యూరియా కార్డులు అందించడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియా, డిఏపి కాంప్లెక్ ఎరువు వాడుకోవాలన్నారు. అధికంగా వేయుట వలన చీడ పీడల ఆశించి పంట దిగుబడి తగ్గును అని ఆయన తెలిపారు. ఖరీఫ్ పంటకు కావలసిన యూరియాను ఇండెంట్ పెట్టడము జరిగినది కనుక రైతులు ఆందోళన అవసరం లేదు అని ఏఓ ప్రతాప్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి. రాజ మోహన్ రెడ్డి, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**దగదర్తి, మే 11, ప్రభాతవార్త :** దగదర్తి మండల శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి ప్రతిభా పురస్కారం కార్యక్రమం జరిగింది. దగదర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు కేకే రాజగోపాల్,జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీమణి కందరాచార్యులు, రాష్ట్ర గౌరవ సలహాదారులు రమేష్‌బాబు, జడ్పీహెచ్ఎస్ దగదర్తి ప్రధానోపాధ్యాయుని సీహెచ్‌వీ మారుతి, జడ్పీహెచ్ఎస్ ఊచగుంటపాలెం ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ యుఎస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాలాచార్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థుల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చాలని పిలుపునిచ్చారు.వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయి లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కట్టుబడిపాలెం ఉన్నత పాఠశాలలో జరిగింది. విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులపై కార్యక్రమం జరపడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. ఇలాంటి కార్యక్ర మాలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ దగదర్తి మం డల అధ్యక్షుడు రియాజ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, డివిజన్ కార్యదర్శి కిరణ్, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ ఆరామమారుతి నిలయంలో

- హనుమజ్జయంతి వేడుకలు - పెద్దఎత్తున సన్నాహాలు



**కలువాయి మే 11 ప్రభాతవార్త :** కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో శ్రీ ఆరామమారుతి నిలయం నందు వెలసియున్న శ్రీ అభయాంజనేయస్వామి సన్నిధి నందు నేడు హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆరామమారుతి నిలయం అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాదరం తెలిపారు.స్థలం పురాణంకడప,పెంచలకోన మార్గంలో తూర్పు కనుమల మధ్య కుల్లూరు గ్రామానికి దక్షణాన ఉద్యాన వనాలు పంటపొలాలు మనోజ్ఞ ప్రకృతి ప్రశాంత దివ్యస్థలిలో భక్తుల కొంగు బంగారమై శ్రీ అభయాంజనేయస్వామి వారు వేంచేసియున్నారు. 39 అడుగల శ్రీస్వామి వారి దివ్యమంగళమూర్తి కన్నుల పండుగగా ఈ ప్రదేశం నందు వెలుగొందుతు చూపరులకు దివ్య అనుభూతిని కలిగిస్తుంది.స్వామి వారి విగ్రహం చుట్టు సువిశాలమైన ప్రాంగణంలో అతిధి గృహం, రకరకాలపూల మొక్కలు స్వామి వారి కైంకర్యానికి పూసిన విధంగా ఉన్నాయి.వీటితోపాటు ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరణ విశేష ఆకర్షణగా నిలుస్తోంది.ఈ ప్రాంతానికి చెందిన మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం ఆంజనేయస్వామి కి విశేష భక్తులు అవడంతో శ్రీ ఆంజనేయస్వామి మాలాధారణలు తన చిరకాల కోరికగా స్వామి వారి ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు కంకణం దాల్చారు.తిరుమల తిరుపతి దేవస్థానం అప్పటి ఇఒ అజయ్ కలాం వారి సహకారంతో నిర్మాణం చేపట్టేందుకు రూపుదాల్చారు..ప్రతి ఏటా పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వేలాది మంది భక్తులకు అభయాంజనేయస్వామి సన్నిధానం నందు అన్నదాన కార్యక్రమాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.డాక్టర్ కనకాల వెంకటేష్,డాక్టర్ శిల్పా,మాదాస్ యజ్ఞపవన్,పవన్ దంపతులచే సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు.

## పల్లె గడపకు గంగమ్మ !

## తాగునీటి ఎద్దడి తీర్చేందుకు ప్రత్యేక నిధులు

**కోట,మే 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన తక్షణ చర్యలు చేపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం నీటి సరఫరా కోసం ఒక్కో జిల్లాకు రూ కోటి కేటాయించింది. కలెక్టర్ల పర్యేవేక్షణలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడుకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించారు.ఇప్పటికి క్రాష్ కార్యక్రమం ద్వారా తాగునీటి ఇబ్బందులున్న గ్రామాలను గ్రామీణ నీటి సరఫరా విభాగం గుర్తించింది.దీనికి తోడు గత వైకాపా పాలనలో జల్‌జీవన్ మిషన్‌ద్వారా చేపట్టిన పనులకు చాల వరకు నిధులు విడుదల కాకపోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. తాజాగా ప్రభుత్వం జిల్లాకు రూ కోటీ చొప్పున కేటాయించడంతో వెంటనే చర్యలు తీసుకునున్నారు. భూగర్భ జలాలు అడుగుంటి బోర్లు తవ్వినా నీరు దొరకని చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## జనాబా లెక్కలు స్వీకరించిన తహసిల్దారు



**బుచ్చి మే 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు జనాబా లెక్కలు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పల్లాప్రోలు గ్రామంలో జనాభా లెక్కలు, ఇండ్ల గణన, నిర్వహించారు. తహసిల్దారు ప్రతి ఇంటికి తిరిగి జనాభా లెక్కలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన నాకాబంది

- 230 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు



**నెల్లూరు క్రైమ్, మే 11, ప్రభాతవార్త :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక నాకాబంది, వాహనాల తనిఖీలు, లాడ్జి చెకింగ్స్ నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో శనివారం రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు జిల్లాలోని కీలక ప్రాంతాల్లో 230 మంది అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పడి తనిఖీలు చేపట్టాయి. కూడళ్ళు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, హైవేలు, ప్రవేశ నిష్క్రమణ ప్రాంతాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో వాహనాల తనిఖీలతో పాటు లాడ్జిల్లో సోదాలు నిర్వహించారు. జిల్లాలో మొత్తం 87 లాడ్జిలను తనిఖీ చేయగా, వాహనాల తనిఖీల్లో ఓపెన్ డ్రింకింగ్‌కు సంబంధించిన 41 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు 30 కేసులు నమోదు చేశారు. అదేవిధంగా 404 మోటారు వాహన చట్టం కేసులు నమోదు చేసి రూ.1,56,890 జరిమానాలు విధించారు. ఐపీఎల్ బెట్టింగ్, గంజాయి వినియోగం, పేకాట, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, దొంగతనాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. క్రైమ్ ప్రోన్ ఏరియాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అంతర్ జిల్లా సమన్వయంతో సమాచారం మార్పిడి చేస్తూ జిల్లా సరిహద్దుల్లో కూడా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100/112 కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నిడుముసలిలో జింకల కలకలం

- గ్రామస్తుల చేతికి చిక్కి ఒకటి పరార్ - పోలీసులకు సమాచారం



**ఇందుకూరుపేట, మే 11, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం నిడిముసలి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున రెండు జింకలు ప్రవేశించి తీవ్ర కలకలం రేపాయి. అడవి నుంచి దారి తప్పి జనావాసాల్లోకి వచ్చిన ఈ జింకలను చూసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఉత్సాహంతో వాటిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, ఒక జింక చాకచక్యంగా తప్పించుకుని పారిపోయింది. మరో జింకను పట్టుకునే క్రమంలో అది కూడా గ్రామస్తుల పట్టు నుంచి జారిపోయి సమీప పొలాల్లోకి పరుగులు తీసింది. అటవీ ప్రాంతం నుంచి ఇవి ఎలా వచ్చాయనే దానిపై స్థానికులు చర్చించుకుంటున్నారు. వెంటనే స్పందించిన గ్రామస్తులు స్థానిక పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అడవి జంతువులు గ్రామంలోకి రావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 2 ఫిర్యాదులు



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నందు నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి మొత్తం 2 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. రాఘవేంద్రం తెలిపారు. ఫిర్యాదులు ముఖ్యంగా విద్యుత్ అంతరాయం లోఓల్టేజి సమస్యలు, విద్యుత్ పోల్స్ ఏర్పాటు గురించి తదిరత అంశాలకు సంబందించినవిగా ఉన్నాయని తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం ఈ డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని,వినియో గదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టెక్నికల్) ఎస్. బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కమర్షియల్ మునీంద్ర,అసిస్టెంట్ ఇంజనీర్లు నరసింహారావు, తిరుపతయ్య,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## రాపూరు ఎస్ఐగా కె. తిరుమల రావు



**రాపూరు,మే11ప్రభాతవార్త :** రాపూరు పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్ ఇనస్పెక్టర్‌గా కె. తిరుమల రావు సోమవారం భాద్యతలు స్వీకరిం చారు.సాధారణ బదిలీలలో బాగంగా చేజర్ల పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న తిరుమల రావును రాపూరుకు బదిలీ చేసారు. రాపూరులో పనిచేస్తున్న యం. వెంకట రాజేష్‌ను సీతారామపురంకు బదిలీ చేశారు. ఈ మేరకు తిరుమల రావు రాపూరులో ఎస్ఐగా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలో ఎక్కడైనఅసాంఘిక చర్యలు జరుగుతు న్న,చట్ట వ్యతిరేక చర్యలు జరుగుతున్న వాటిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం పరిధిలో సైతం చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువరు పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు.

## 14న పాతపాడులో వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమం

**చేజర్ల, మే 11, ప్రభాతవార్త :** చేజర్ల మండలం పాతపాడు గ్రామంలో ఈనెల 14వ తేదీన గురువారం ఉదయం 10గంటలకు గ్రామ సచివాలయం వద్ద వన్ మంత్ – వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమం తహసీల్దార్ మస్తానయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి రెవెన్యూ సమస్యలు, పలు సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించి రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చంద్రశేఖరపురం చెరువులో అక్రమ లేఅవుట్‌పై ఆందోళన



**కోట, మే 11 ప్రభాతవార్త :** కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరపురం గ్రామ చెన్నప్పగారిపాళెం చెరువులో కొందరు ప్లాట్లు ఏర్పాటు చేయడంపై ఆ గ్రామస్థులు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. చెరువులో రియల్ ఎస్టేట్‌కు చెందిన వారు అక్రమంగా ప్లాట్లు వేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెరువులో వేసిన ప్లాట్లను తొలగించాలని గ్రామస్థులు తహశీల్దార్ జయజయరావుకు వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు న్యాయస్థానం ఇచ్చిన స్టేటస్‌కో ఆర్డర్ పత్రాలను తహశీల్దార్‌కు అందజేశారు. ప్లాట్లకు అక్రమంగా మట్టిని తోలుతున్నారన్న విషయంపై గ్రామస్థులు అడ్డుకున్నారని, దీంతో పోలీసులు తమను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఆ మేరకు తాము జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి కూడా వినతిపత్రం అందజేశారని తెలిపారు.

## కోటలో బడి పిలుస్తోంది



**కోట, మే 11 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోటలో సోమవారం ఎంఇఓ మస్తానయ్య ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించిన రోజే సత్ఫలితాలనివ్వడం విశేషం. తొలిరోజే తొమ్మిది మంది పిల్లలు 1వ తరగతిలోకి నూతనంగా ప్రవేశం పొందారు. ఉపాధ్యాయులు, ఎంఇఓ దారా మస్తానయ్య, ఎంఇఓ–1 శిరీష ఈ ర్యాలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి విద్యనందించడమే ప్రాథమిక హక్కు అని, ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ విద్యకంటే నాణ్యమైన విద్య అందిస్తున్నారని చెప్పారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లోకి తీసుకొచ్చి డ్రాపవుట్లను తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ విద్య పథకాలపై అవగాహన కల్పించారు.

## పొలంలో ఫెన్సింగ్‌ను అక్రమంగా తొలగింపు

**కోట, మే 11 ప్రభాతవార్త :** కోట మండలం మద్దాలి గ్రామంలోని ఇల్లారపు ఇందిరమ్మకు చెందిన 30 ఎకరాల పట్టా పొలంలో ఫెన్సింగ్‌ను ఆ గ్రామానికి చెందిన అరుంధతీయులు కొంతమంది అక్రమంగా తొలగించి దౌర్జన్యంగా భూముల్లోకి ప్రవేశించినట్లు బాధితురాలు ఇందిరమ్మ ఆరోపించారు. ఆ మేరకు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తహశీల్దార్ కె.జయజయరావుకు వినతిపత్రం అందజేశారు. తాను చెన్నైలో తన కుమార్తె వద్దకు వెళ్లి వచ్చేలోగా అరుంధతీయులు అక్రమంగా పొలంలోకి ప్రవేశించారని చెప్పారు. కొంతమంది ఇళ్ల నిర్మాణం కూడా చేస్తున్నారని చెప్పారు. తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## గ్రామ సర్వేయర్లపై పెరుగుతున్న పనిభారం

**– రీసర్వే, సాధారణ సర్వే విధులతో ఒత్తిడి**

**కోట, మే 11 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న విలేజ్ సర్వేయర్లు తీవ్ర పనిభారంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే కార్యక్రమంతో పాటు సాధారణ సర్వే విధులను కూడా నిర్వహించాల్సి రావడంతో సర్వేయర్లు మానసికంగా, శారీరకంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న సచివాలయాల్లో వివిధ శాఖల ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ రెవెన్యూ శాఖకు చెందిన సర్వేయర్లపై మాత్రం అదనపు బాధ్యతలు పడుతున్నాయని వారు వాపోతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రీసర్వేలో పాల్గొనాల్సి వస్తుండగా, అదే సమయంలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారుల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని చెప్తున్నారు. ఇక సాధారణ సర్వేకి సంబంధించిన వెరిఫికేషన్ ప్రక్రియలను కూడా పూర్తి చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ పరిస్థితి ఒక్క మండలానికే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉందని చెప్పారు. పని ఒత్తిడి కారణంగా కొంతమంది సర్వేయర్లు ఉద్యోగాల పట్ల ఆసక్తి కోల్పోతున్నారని చెప్పున్నారు. ఎన్నో కష్టాలు పడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినప్పటికీ అధిక పనిభారం వలన మానసికమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఏ ఉద్యోగి అయిని విధుల్లోకి వచ్చేటప్పుడు చిరునవ్వుతో సంతోషంగా వస్తారని, సర్వేయర్ల విషయంలో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించడం లేదని కొంతమంది సర్వేయర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు సర్వేయర్ల కష్టాలను కాస్త పట్టించుకోవాలని, మానవతా దృక్పథంతో ఆలోచించాలని వారు కోరుతున్నారు.

## ఉదయగిరిలో మేకపాటిపై చేజర్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం



**ఉదయగిరి, మే11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ చేజర్ల సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. వారిని విమర్శించే స్థాయి ఆయనకు లేదని, ఆ పార్టీలో టికెట్ పొంది నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఆ పార్టీ నాయకులు విమర్శించడం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ఉందన్నారు. మేకపాటి స్థాయి తీసివేసిన కరివేపాకు లాగా తయారైందని, ఏ పార్టీలో కూడా విలువ లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏ మీటింగ్ జరిగిన కనీసం పట్టించుకునే పరిస్థితి కూడా మేకపాటి కోల్పోయారని దుయ్యబట్టారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి కుటుంబంలో పుట్టి ఆ కుటుంబానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మేకపాటి నోరు అదుపులో పెట్టుకోవాలని, నోరు జారితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## బొచ్చు వెంకమ్మ కుటుంబానికి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శ



**కొడవలూరు, మే11ప్రభాతవార్త:** నార్త్ రాజుపాలెం మాజీ సర్పంచ్ బొచ్చు సుప్రియ అత్తగారు, వైఎస్సార్సీపీ నాయకుడు బొచ్చు శ్రీనివాసులు మాతృమూర్తి బొచ్చు వెంకమ్మ మృతి పట్ల మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం నార్త్ రాజుపాలెంలోని వారి నివాసానికి వెళ్లిన ఆయన, వెంకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శోకతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావుతో పాటు నాయకులు చిమట శేషగిరి, గాలి జ్యోతి, అడపాల మోహన్ కృష్ణ, కొండ శ్రీనివాసులు రెడ్డి, గాలి సునీల్, నైసా హరిచంద్ర రెడ్డి, మోచర్ల రమేష్, చెక్క మనోహర్, నంబూరు ప్రసాద్, కాకి సుమన్, బాల భాస్కర్ రెడ్డి, విడవలూరు మోహన్ రావు, గంగపట్నం జనార్దన్ రెడ్డి, కొట్టే మల్లికార్జున, మల్లవరపు సుబ్బరామిరెడ్డి, అనపల్లి ఉదయ భాస్కర్, పేనాక సుభాష్ రెడ్డి, నెలవాయి మాణిక్యరావు, ఎండీ కరిముల్లా పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలి



**కొడవలూరు, మే 11 ప్రభాతవార్త:** మండలంలోని యల్లయపాలెం పంచాయతీ రామా పురం గ్రామ స్మశాన వాటిక ఆక్రమణకు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామ స్తులు కోరారు. సోమ వారం తహశీల్దార్ కార్యా లయంలో నిర్వహిం చిన ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో గ్రామస్తులు తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. స్మశాన స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపై స్పందించిన తహశీల్దార్.. వెంటనే సంబంధిత అధికారులను పంపి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, హద్దులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "నిర్వహణ తీరు నీట్గా ఉండాలి" అదేవిధంగా, ప్రస్తుతం జరుగుతున్న జనగణన ఇంటింటా సర్వేను ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ నాయకులు తహశీల్దార్కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ప్రవీణ్ కుమార్ మరియు పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో కోతులను రెండు వారాల్లో నివారిస్తాం

**– డీపీవో వసుమతి హామీ**



**ఉదయగిరి, మే 11, ప్రభాతవార్త :** ఉదయగిరిలోని కోతుల బెడదను రెండు వారాల్లో నివారిస్తామని జిల్లా పంచాయతీ అధికారి వసుమతి హామీ ఇచ్చారు. సోమవారం నెల్లూరు కర్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు ఫయాజ్ అర్జీని సమర్పించినప్పుడు ఆమె ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఉదయగిరి పంచాయతీకి ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ఉదయగిరి ప్రజానీకం గుండెల్లో కోతులు పరిగెడుతున్నాయి. కోతుల సమస్య కారణంగా ఉదయగిరి వాసులు జీవనం దుర్భరంగా మారింది. చూడడానికి చిన్నదిగా కనిపించే ఈ సమస్య ఉదయగిరి వాసులను కలవరపెడుతోంది. ఉదయగిరిలో కోతుల సంఖ్య విపరీతంగా ఉంది. కడప జిల్లాకు సంబంధించిన ప్రాంతంలోని కోతులను ఉదయగిరి సరిహద్దుల్లో విడిచిపెట్టారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. ఒకప్పుడు ఉదయగిరిలో ఇంతలా కోతుల బెడద లేదు. ఉదయగిరి పట్టణ వాసులు కోతుల కారణంగా వాకిళ్లు తెరిచి ఉంచలేకపోతున్నారు. వాకిలి తెరిస్తే కోతులు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. అప్పటికే ఇళ్లలో దాచి ఉంచిన తినుబండారాలను నిర్భయంగా అక్కడికక్కడే తింటున్నాయి. అలా కుదరని పక్షంలో వాటిని ఎత్తుకెళ్లి ఇంటి ముందే తింటున్నాయి. నిర్భయంగా తీసుకొని తింటున్నాయి. ఇక పండ్ల చెట్లు పెంచుకున్న వారి బాధ మరో విధంగా ఉంది. ఇళ్లల్లో పెంచిన జామ, సపోటా, మామిడి పండ్లను శుభ్రంగా తినడమే కాకుండా మిగిలిన పండ్లను ధ్వంసం చేస్తున్నాయి. కనీసం టెంకాయలు కూడా పిందెలుగా ఉండగానే కోరికి నీళ్లను తాగుతున్నాయి. కాయలుగా మారే పూలను ఎక్కిదిగే సమయంలో ధ్వంసం చేస్తున్నాయి. సీతాఫలం పండ్లు వచ్చే ముందు కాసే పుష్పాలను శుభ్రంగా ఆరగిస్తున్నాయి. ఇలా పట్టణంలోని ఏ ఒక్క చెట్టు పండ్లను బతకనివ్వడం లేదు. ఇవి ఇళ్లలోకి వచ్చి వెళ్లే సమయంలో ఏర్పాటు చేసిన దీప స్తంభాలు ఇతర వైర్లు పూర్తిగా నాశనం అవుతాయి. చిన్న పిల్లలు తినే చిరుతిండ్లను కూడా ఇవి లాక్కెళ్లి నిర్భయంగా తింటున్నాయి. వారిని ఏడిపిస్తున్నాయి. మహిళలు మసాలా దినుసులను ఏమరపాటుగా ఉంచితే వాటిని కూడా ఇళ్ల మీదకు తీసుకెళ్లి మహిళలను ఏడిపిస్తూ బొంచేస్తున్నాయి. దుకాణాల ముందు వేలాడదీసిన తినుబండారాల ప్యాకెట్లను, పండ్లను దౌర్జన్యంగా ఎత్తుకెళ్తున్నాయి. ఇలా పట్టణంలోని ప్రతి ఒక్కరి జీవనాన్ని కోతులు అశాంతిమయం చేస్తున్నాయి. కోతులను చూసి ఏడవలేని వాళ్లు నిరాశను దిగమింగుతున్నారు. ఉదయగిరి పట్టణ వాసుల జీవనాన్ని అశాంతిమయం చేస్తున్న కోతులను పట్టి ఏదైనా ఒక అరణ్య ప్రాంతంలో వదిలి పెట్టాల్సిందిగా ఫయాజ్ మనవి చేశారు. అలా కాని పక్షంలో ఉదయగిరి పట్టణ వాసుల జీవితం మరింత దుర్భరంగా మారుతుంది. దయచేసి ఈ సమస్యను పరిశీలించి పరిష్కరించాల్సిందిగా కోరారు.

## విద్యుత్ షాక్ తగిలి బాలుడికి తీవ్ర గాయాలు



**ఉదయగిరి, మే 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఇందిరానగర్ కాలనీలో విద్యుత్ షాక్‌తో మేకల పోలయ్య తల్లి ఆదిలక్ష్మీల కుమారుడు వినీత్ అనే ఏడు సంవత్సరాల బాలుడు ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగలడంతో చేతులు శరీరం వెనుక భాగం కాలిపోయాయి. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు చిన్నారి బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. గండిపాలెం రూట్‌లో ఇంద్రానగర్ కాలనీ సమీపంలో కిందనే ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు కనిపిస్తా ఉంటాయి. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి వేరే స్తంభాలను మార్చి లైను పైకి పోయే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

**:తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి**



**కొడవలూరు,మే 11 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందిన విన్నపాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆమె ప్రజా సమస్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గడువులోగా పరిష్కారం కావాలి:ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. ప్రజా వేదికకు వచ్చే అర్జీల పట్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలని స్పష్టం చేశారు. అనంతరం ప్రజల వద్ద నుంచి ఆమె స్వయంగా 7అర్జీలను స్వీకరించారు. భూ సమస్యలు, విస్తరణం కొలతలు వంటి పలు సమస్యలపై వచ్చిన విన్నపాలను సంబంధిత విభాగాలకు బదిలీ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, సూపరింటెండెంట్ రాంప్రసాద్, ఏపీఎం కృష్ణవేణి, ఐసీడీఎస్ సూపర్వైజర్, వీఆర్వోలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దఎత్తునఅన్నదానం



**కోవూరు, మే11 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి తండ్రి వెంకటస్వామిరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేతలు విజయకుమార్, మురళీకృష్ణారెడ్డి, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథ పఠనం మేదస్సుకు పదును పెడుతుంది



**కోవూరు, మే11 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఉపాధ్యాయులు మురళి, పుల్లయ్య, రంగారెడ్డిలు ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ ప్రాక్టిస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఈ వేసవిలో గ్రంథాలయం ఏర్పాటు చేసిన విజ్ఞాన శిబిరాలను వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో అనేక మంది మహనీయులు, చరిత్రకారులకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా చదివి తమ మేదస్సును మరింత పదును పెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు.

## హోమియో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే11 ప్రభాతవార్త :** మానవుని శరీరానికి సంబంధించి అనేక రకాల వ్యాధులు నయం చేసే మందులు హోమియోలో ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఇనమడుగు హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే వారందరికీ హోమియో వైద్యసేవలు అందించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు హోమియో వైద్యసేవలు పొందాలన్నారు. గతంలో కరోనా వచ్చిన సమయంలో హోమియో మందులతో అనేక వ్యాధులు నయం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి మందులు ఉన్న హోమియో వైద్యాన్ని కోవూరు ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ కాంపౌండర్ తదితరులు ఉన్నారు.

## 12 గంటల పాటు సాగిన హనుమాన్ చాలీసా పారాయణం



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా హనుమాన్ చాలీసా భక్త బృందం గత 40 రోజులుగా హనుమాన్ చాలీసా పారాయణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఈ హనుమాన్ చాలీసా పారాయణం నిరాటంకంగా 12 గంటల పాటు విరామం లేకుండా భక్త బృందం కొనసాగించారు. అనంతరం భక్తుల సహకారంతో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు.

## ఆలయ నిర్మాణానికి సహకరించండి



**బిట్రగుంట మే 11 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని రామస్వామి పాలెం గ్రామంలో పురాతన కోదండ రామస్వామి దేవస్థాన జీర్ణోదరణ పనులకు తక్షణమే రెవెన్యూ యంత్రాంగం స్పందించి సహకరించాలని గ్రామస్తులు సోమవారం మండల డిప్యూటీ తాసిల్దార్ భరత్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆలయ జీర్ణోదరణ పనులకు స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రభుత్వం నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేయించారని దాంతో పనులు ప్రారంభించి చిత్రపటాలు తీసి బాలాయలంలో పెట్టి పనులు ప్రారంభిస్తుండగా కొంతమంది స్థల విషయంలో అడ్డు తగులుతూ నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. గతంలో ఫిర్యాదు చేసి, ఆందోళనకు దిగగా ఈ విషయాన్ని పరిష్కరిస్తామని రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించామన్నారు కానీ 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు న్యాయం చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో వారికి మద్దత్తు గా బిజెపి మాజీ కన్వీనర్ నూకసాని శ్రీనివాసులు యాదవ్, బిజెపి బోగోలు మండల కన్వీన వి. శ్రీనివాసులు. ఆర్ఎస్ఎస్ . కార్య సభ్యులుగుర్రం. వెంకటేశ్వర్లు లేళ్ళపల్లి కిషోర్ డి. వెంకటేశ్వర్లు యం. వెంకటరమణమ్మ ఆలయ భక్తులుతదితరులు పాల్గొన్నారు.

## కొడవలూరులో ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం



**కొడవలూరు, మే 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా జరిగింది. మండల కేంద్ర లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి, గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు ఖిఇన్నో వేటివ్ క్విజ్ఖి పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా నీతి కథలను చెప్పించి, వ్రాయించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా హాజరైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే పఠనాసక్తిని పెంపొందించుకోవాలని, ఇటువంటి శిబిరాలు వారి మేధోవికాసానికి ఎంతో తోడ్పడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేయండి



**విడవలూరు, మే 11 ప్రభాతవార్త:**కొడవలూరు మండలం ఇఫ్కో కిసాన్ సెజ్ లో మే 27, 28, 29 తేదీల్లో జరగనున్న తెలుగు మహానాడును జయప్రదం చేయాలని మత్స్యకార నాయకుడు ఆవుల వాసు కోరారు. సోమవారం రామతీర్థంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామ చంద్రాపురం, రామతీర్థం పంచాయతీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మహానాడును కోవూరు నియోజకవర్గంలో నిర్వహించడం స్థానిక ప్రజల అదృష్టమని, ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పసుపు పండుగకు ప్రతి కార్యకర్త, నాయకుడు తరలిరావాలని, ఇంటింటికీ తిరిగి ప్రజలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలధార పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు



**కోవూరు, మే11 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని పెన్నానది తీరాన వెలసి ఉన్న శ్రీ జలధార పరమేశ్వర స్వామి, ఇష్టకామేశ్వరి అమ్మవార్ల ఆలయంలో సోమవారం విశేష పూజా కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహించారు. దేవతా మూర్తులను వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ వేడుకకు ఉభయకర్తగా జేఎల్ సత్యం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు గాదిరాజు భాస్కర్‌రావు, కలికి శ్రీధర్‌రెడ్డి, పిగిలం సుధాకర్, రేబాల రమణారెడ్డి, నందకుమార్, రాజా, తదితరులు ఉన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.

## నేడు వీరాంజనేయునికి మహాభిషేకం వెండి డాలర్ల పంపిణీ



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలోమంగళవారం హనుమజ్జయంతి పర్వదినం సందర్భంగా స్వామివారికి 11 రకాల పండ్ల రసాలతో మహాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హనుమజ్జయంతి కార్యక్రమం పురస్కరించుకుని ఒకటిన్నర సంవత్సరాలలోపు పిల్లలకు వెండి డాలర్లను అందజేస్తారని, దీనిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలంన్నారుమంగళవారంసాయంత్రం ఒంటె వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యమ్రంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ప్రసన్న పరామర్శలు



**కోవూరు, మే11 ప్రభాతవార్త :** వైసీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి వేగూరు గ్రామానికి చెందిన తోడేటి మహేష్ ఇటీవల కాలుజారి పడి చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు వారి నివాసానికి మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి వెళ్లి పరామర్శించి మహేష్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతిరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, యాక్టివ్ కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, నేతలు కవరగిరి ప్రసాద్, కిషోర్‌రెడ్డి, జనార్థన్, మోషా, జానా గౌడ్, తదితరులు ఉన్నారు.

## నేడు షాధిమంజిల్‌లో ఉచిత కంటి వైద్య శిభిరం

**రాపూరు,మే11ప్రభాతవార్త :** చాగణం లలితమ్మ,బాస్కర రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు రాపూరులోని షాధి మంజిల్ ఉచిత కంట వైద్యశిభిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిభిరంలో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర అరవింద నేత్రలయంకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు కంటి పరిక్షలను నిర్వహిస్తారని, అవసరమైన వారిని వారే తిసుకోని తిరుపతి వెల్లి కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. మండలంలోని కంటి సమస్యలు వున్న వారు ఈ వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## చట్టపరంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తాం

**– జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల**



**నెల్లూరు క్రైం, మే 11, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును మంచిగా పరిశీలించి, పునరావృతం కాకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి మొత్తం 158 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని, ప్రజలతో బాధ్య తాయుతంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును సమగ్రంగా విచారించి చట్ట ప్రకారం పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. గూడూరు రూరల్ పరిధికి చెందిన మహిళ, గత నెల 14న తన నివాసంలో జరిగిన దొంగతనంలో నగదు, బంగారం, వెండి వస్తువులు అపహరించబడినట్లు తెలిపారు. ఈ ఘటనపై గూడూరు రూరల్ స్టేషన్‌లో కేసు నమోదైందని, దర్యాప్తు వేగవంతం చేసి చోరీ సొత్తును రికవరీ చేయాలని కోరారు. కలిగిరి పిఎస్ పరిధికి చెందిన పిర్యాది, హైదరాబాద్‌కు చెందిన ఆకాటి దేవేంద్ర రెడ్డి యుకె వర్కింగ్ వీసా ఇప్పిస్తానని చెప్పి రూ.22 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఆరోపిస్తూ, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. కావలి 2 టౌన్ పరిధికి చెందిన మహిళ, తన భర్త మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని, పిల్లలను తనకు దూరం చేసి ఇంటి నుంచి పంపివేశాడని ఫిర్యాదు చేస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ స్టేషన్ డీఎస్పీ యు. సత్యనారాయణ, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంట్రోల్ రూమ్ సీఐ భక్తవత్సల్ రెడ్డి, ఎస్‌బి 2 సీఐ శ్రీనివాస రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధల మధ్య శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

### - దాత కోసూరు నారాయణ సేవాభావానికి భక్తుల ప్రశంసలు



**తోటపల్లి గూడూరు, మే 11 ప్రభాతవార్త:** మండలంలోని తోటపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావంణంతో కళకళలాడగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ప్రతిష్ట కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ ఆలయ నిర్మాణాన్ని దాత కోసూరు నారాయణ ఎంతో వైభవంగా చేపట్టడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది. స్వామివారిపై ఉన్న అపారమైన భక్తితో ఆయన ఆలయ నిర్మాణానికి ముందుండి సేవలు అందించారని భక్తులు కొనియాడారు. గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచే విధంగా ఆలయాన్ని అందంగా నిర్మించారని పలువురు అభినందించారు. ఉదయం నుంచే భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు భక్తిగీతాలతో స్వామి నామస్మరణ చేశారు. స్వామివిగ్రహాన్ని చెక్కిన శిల్పినిఘనంగా సన్మానించి, అదే రోజుఆయన పుట్టినరోజు కావడంతో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈవేడుక గ్రామంలోభక్తి, ఆనందోత్సాహాల నడుమ వైభవంగా ముగిసింది.

## ఎకరానికి యూరియా మూడు బస్తాలు మాత్రమే వాడుకోవాలి



**కోవూరు, మే11 ప్రభాతవార్త :** ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు ఒక ఎక రానికి మూడు బస్తాలు యూరియా మాత్ర మే వాడుకోవాలని మండల వ్యవసాయాధి కారిణి టి.రజని తెలిపారు. మండలం చెర్లోపాలెం గ్రామ రైతు సేవా కేంద్రం లో సోమ వారం అధిక యూరియా వాడకం వలన ఏ విధమైన అనర్థాలు వస్తాయో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక యూరియా వాడడం వలనసాగు ఖర్చులు గణనీయంగా పెరగడమే కాకుండా తెగుళ్ల సోకి ఖర్చు కూడా అధికమవు తుందన్నారు. ముఖ్యంగా రైతులు తమ ఇష్టానుసారంగా యూరియాను వాడడం వలన నేల చౌడు బారి వాయు కాలుష్యం కూడా పెరుగుతుందన్నారు. దీనినిదృష్టిలో పెట్టుకుని సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడు కోవాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మెహర్నిసా, రైతులు ఉన్నారు.

## భూగర్భ జలాలను పెంపొందించండి : సురేష్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త** భూగర్భజలాలను పెంపొందించాలని ఆర్టీసీ రీజినల్ కోఆర్డినేటర్ నన్నపరెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు.సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినములో కలెక్టర్ హిమాన్షు శుక్ల వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి నిర్ణయించిన ప్రోగ్రామ్‌లో జనతా వారధిలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ భూగర్భ జలాల అభివృద్ధిపై ఆందోళన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలైన జలశక్తి పథకం ఎన్ఆర్ఈజీఎస్ పథకం బి.వి.రాంజీ పథకాలలోని నిధులతో ఈ ఇంకుడు, గుంతలను,చెక్ డ్యాములను, చెరువులను, పెంపొందించాలన్నారు. ప్రభుత్వం కొద్దిరోజులుగా ఈ ఇంకుడు గుంటలపై అశ్రద్ధ వహించిందన్నారు. ఇంకుడు గుంతల వలన భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి నీటి వనరులను పెంపొందించేందుకు కావలసిన అన్ని చర్యలు చేపట్టి భూగర్భ జలాలు అభివృద్ధి చెందేందుకు సత్వర చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి మాల్యాద్రి, బిజెపి నాయకులు మిడతల రమేష్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు చెల్లించాలి



**నెల్లూరు కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త** షుగర్ ఫ్యాక్టరీల బకాయిలను వెంటనే చెల్లిం చాలని బిజెపి నేత మిడతల రమేష్ తెలిపారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినం కలెక్టర్ హిమాన్షు శుక్లకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పొదలకూరు మండలంలోను శ్రీకాళహస్తి మండలంలోను ఉన్న సూదలగుంట షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతు లకు 27 కోట్ల రూపాయల బకాయిలు కార్మికులకు రెండు కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. యాజ మాన్యాన్ని అరెస్టు చేయాలని ప్రజా విజ్ఞప్తి దినంలో రైతులతో కలిసి ఫిర్యాదు చేశారు. సూదలగుంట షుగర్ ఫ్యాక్టరీ బాధ్యత రైతాంగానికి సురేష్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. 2019 సంవత్సరం నుండి రైతులకు బకాయిలు చెల్లించకుండా రైతులను యాజమాన్యం వేధిస్తుంది. యాజమాన్యంపై నాన్ వెలబుల్ వారంట్లు జారీ అయినప్పటికీ అవి కాగితాల వరకే పరిమితంగా ఉన్నాయి. తిరుపతి జిల్లా రైతులకు 27 కోట్లు నెల్లూ రు జిల్లా రైతులకు 10 కోట్ల రూపాయలు బకాయిలను వెంటనే చెల్లించాలని బిజెపి నేత రమేష్ డిమాండ్ చేశారు. చట్టాలన్నీ కూడా ఉన్నోళ్ల చుట్టాలుగా మారిపోయాయి. కార్మికులకు కూడా రెండు కోట్లకు పైగా వేతనాలు చెల్లించకుండా వారి జీవితాలను అధోగతి పాలు చేశారు. రైతుల పట్ల కార్మికుల పట్ల సంబంధిత ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉంటే యాజమాన్యం ఇంటి ముందు ఆందోళన చేస్తామని రమేష్ హెచ్చరించారు.

## ఘనంగా అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు

### - భారీ గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించిన అభిమానులు



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని హరనాథపురంలో గల ఆయన నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు భారీ గజమాలతో అజీజ్‌ను సత్కరించి కేక్ కట్ చేయించారు. జిల్లా నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ ఏ పదవి వచ్చినా ఆ పదవికి వన్నె తెచ్చి పెట్టిన ఘన చరిత్ర ఉందని అబ్దుల్ అజీజ్‌ను కొనియాడారు. ప్రస్తుతం ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా ఉన్న ఆయన భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం విద్యార్థుల కోసం విద్యా పథకాన్ని అమలు చేస్తున్నారని, ఏపీ వక్ఫ్‌బోర్డు పేరును దేశ వ్యాప్తంగా చర్చించుకునే విధంగా చేశారని అన్నారు. 52వ డివిజన్‌లో ఇక్బాల్, షాసా మొహిద్దిన్‌ల ఆధ్వర్యంలో అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డిలు అజీజ్‌ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెన్సీ రమణయ్య, పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, ప్రశాంత్, జహీర్, ఇంతియాజ్, కరిముల్లా, మాతంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడవ అక్షరోత్సవం




**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త-వైద్యం** చిన్ని నారాయణ రావు సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ నందు నిర్వహించిన 3వ అక్షరోత్సవం అవార్డు ప్రదానసభ కార్యక్రమానికి చిన్ని నారాయణరావు ఆహ్వానం మేరకు మేకపాటి శాంతి కుమారిపాల్గొని కవుల యొక్క గొప్పతనం గురించి, ప్రస్తుత సమాజంలో కవుల యొక్క ప్రాధాన్యత గురించి మాట్లాడటం జరిగింది.

## వైభవంగా హనుమాన్ శోభ యాత్ర



**గూడూరు, మే 11, ప్రభాతవార్త** హనుమాన్ జయంతి పురస్కరించుకొని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో గూడూరు రెండో పట్టణ పరిధిలోని సిరామిక్ కాలేజ్ ప్రాంగణంలో ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద నుండి గూడూరు పట్టణ పుర వీధుల గుండా కోనేటి మిట్టవద్దకు శోభా యాత్ర చేరుకుంది. యువత మన ధర్మాన్ని కాపాడేందుకు కృషి చేయాలని హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కోట సునీల్ కుమార్ స్వామి తెలిపారు. బీజేపీ నాయకులు దయాకర్, బాల కృష్ణమ నాయుడు, హిందూ చైతన్య వేదిక కన్వీనర్ మల్లి కార్జున, రామయ్య,పాలవెల్లి మోనిష్,శివ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా పల్లకి సేవ





**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగ రాజాచార్యుల ఆధ్వర్యంలోసుప్రభాతం, పంచామృత స్నపన, సహస్ర నామార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేకపూజలు చేపట్టారు. ఈసందర్భంగా పూలంగిసేవ, పల్లకిసేవ కార్యక్ర మాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కు చెందిన కలిచేటి శివకుమార్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి , భక్తులు ఉన్నారు.

**వైభవంగా హనుమత్ గాయత్రి హోమం** శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహవాచనం, పంచగవ్యారాధన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరామ స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో హనుమత్ గాయత్రి హోమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా తలపల నరహరి దంపతులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఆటోనగర్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**గూడూరు, మే 11, ప్రభాతవార్త** దివిపాలెం సమీపంలో 75 ఎకరాల్లో ఆటోనగర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రోడ్లు డ్రైన్లు కాలువలు నిర్మించడం జరిగిందని నూతనంగా 11 కెవి విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని దివి పాలెం సమీపంలో ఏపీఐఐసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆటో నగర్‌లో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పర్యటించారు. నూతనంగా నిర్మిస్తున్న 11 కెవి విద్యుత్ లైన్, ఎల్ఇడి లైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ 75 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే 107 మందికి షాపులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆటో నగర్‌లో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అలాగే నీటి సమస్య చిల్లకూరు హైవే నుండి రోడ్డు గురించి తెలియజేశారని సంబంధిత మంత్రులతో మాట్లాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్ రహీం, చిన్న వైఎస్సార్, మస్తాన్ నాయుడు, ఏపీఐఐసి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు ద్వారా

## రూ. 27,90,038 ఆదాయం



**చిల్లకూరు, మే 11, ప్రభాతవార్త** మండలంలోని తూర్పు కనుపూరు గ్రామం నందు స్వయంభుగా వెలసి వున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం శ్రీ అమ్మవారి హుండీ రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులచే లెక్కించారు. అందులో 1 నెల 28 రోజులుకు గా ను శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ద్వారా 2486668 రూపాయిలు, శ్రీ పోలేరమ్మ హుండీ ద్వారా 303370 రూపాయిలుతో కలిపి మొత్తం 27,90,038 రూపాయిలు వచ్చింది. ఈ కార్యక్రమంలో చిల్లకూరు. దశరథ రామి రెడ్డి, చైర్మన్, ధర్మకర్త మండల సభ్యులు, కార్య నిర్వహణ అధికారి కే. నవీన్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎం సుధీర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం చేయండి



**బుచ్చి మే 11 ప్రభాతవార్త** జిల్లాలోని కోవూరు నియోజకర్గంలో కిసాన్ సెజ్‌లో మూడు రోజులు పాటు జరిగే మహానాడును విజయవంతం చేయాలని టిడిపి టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు కోరారు. సోమవారం గుత్తా శ్రీనివాసులు ఇంట్లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు మహానాడు మన జిల్లాలో,మన నియోజకవర్గంలో జరగడం మనం అదృష్టంగా భావించాలని అన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేతృత్వంలో జరిగే ఈకార్యక్రమాన్ని ప్రజలలో తీసుకొని వెళ్లాలని అన్నారు. రాష్ట్రంలో నలుమూల నుండి నాయకులు ఈమహానాడుకు వస్తున్నారని,వారికి అవసరమైన బస కూడా చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి నాయకుడు,కార్యకర్త దీనిని బాధ్యతగా తీసుకొని కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. దీనికి సంబందించి రూట్ మ్యాప్ కూడా తయారు చేయడం జరి గిందని ఆయన తెలిపారు. కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందనిఅన్నారు.పార్టీ మెంటరీ టిడిపి ఉపాధ్యక్షులు ఎం.వి శేషయ్య, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, జిల్లా రైతు విభాగం అధ్య క్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి ,క్లష్టర్ ఇంచార్జి వింజం రామా నా యుడు మాట్లాడుతు మహానాడు కార్యక్రమం ఒక అద్భుతమైనదని అన్నారు. ఈకార్యక్రమానికి 175 నియోజకవర్గాల నుండి అనేకమంది నాయకులు వస్తారు. భవిష్యత్తులకు సంబందించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. మన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి ఈ కార్యక్రమాన్ని తమ భుజాల మీద వేసుకొని చేస్తున్నారు. వారికి మనందరం పూర్తి స్థాయిలో సహకరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమా ర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా, దొడ్ల కోదండరామిరెడ్డి, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్ ,షబ్బీర్, షేక్ షర్వినా, పెంచలయ్య, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ,కౌన్సిలర్ బెళ్లం మల్లారెడ్డి, కౌన్సిలర్ రహమత్ దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, మైనార్టీనాయకులు సుభానీ,కిషోర్ ,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సత్కారం




**వింజమూరు, మే 11, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జడ్పీ హెచ్ఎస్ కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్స్ పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు మండలాల తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు సీనియర్ నాయకులు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం వల్ల ఏదో తరగతి ఫలితాలలో అత్యధిక ఉత్తీర్ణత సాధ్యమైందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అనేక సంస్కరణలు తీసుకువస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరుస్తుండడం రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానానికి నిదర్శనం అన్నారు. పదవ తరగతి ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ కుటుంబానికి ఉపాధ్యాయులకు పుట్టిన ఊరికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. అలాగే రానున్న రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, దాంతో నియోజకవర్గం రూపురేఖలు మారుతాయన్నారు. నియోజవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులను పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచేందుకు స్వచ్ఛందంగా వారి బోధన సమయం అయిపోయినప్పటికి స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి బోధించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరెన్నో అద్భుతాలు సృష్టిస్తారని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వనిపెంట హైమావతి , పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తక్కువ కాదని, ఈ ఏడాది పదవ తరగతిలో సాధించిన పలితాలే నిదర్శనం అన్నారు. ఒక విద్యావంతుడైన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గంలోని ప్రతిభావంతులైన 67 మంది విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం ఆయనకు విద్య పట్ల ఉన్న మక్కువ అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులను జ్ఞాపికలతో సత్కరించి ఐదు వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు జిల్లా విశ్రాంత వైద్యులు కే.మాశిలామణి జిల్లా టెలికాం బోర్డు అడ్వైజర్ కమిటీ సభ్యులు తాటికొండ అనూష, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, నాయకులు బయన్న, చంద్ర మధుసూదన్, వెంగప్ప నాయుడు, కొండలరావు, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కన్వీనర్లు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగం బ్యారేజి వద్ద కావలి కెనాల్‌కి నీటిని విడుదల చేసిన

## ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి





**సంగం మే 11 ప్రభాతవార్త** సంగం బ్యారేజి నుండి కావలి కాలువకు కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుగ్గుమాటి కృష్ణారెడ్డికి నాయకులు ఘన స్వాగతం పలికారు. కావలి కెనాల్ రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. ఐఎబి తీర్మానం ప్రకారం కావలి కాలువ ఆయకట్టు కింద ఉండే 78 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత వరుణ దేవుడు సైతం కరుణిస్తున్నాడని కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రెండో సారి రెండో పంటకు సాగునీరు అందిస్తున్నందుకు చాలా ఆ నందంగా ఉందని అన్నారు. ముందు చూపు కలి గిన నాయకుడు ఎవ్వరైనా ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనిఅన్నారు. ప్రస్తుతం జలాశయాలన్ని నీటితో కళకళలాడుతు కనిపిస్తున్నాయని అన్నారు. ఎలినినో రాబోతుండడంతో రైతులుసాగునీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కావలి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు,డైరక్టర్లు పాల్గొన్నారు.

## కావలి వైసిపి కంచుకోటకు బీటలు...

## ఎమ్మెల్యే దగుమాటి సమక్షంలో యువత భారీగా చేరిక



**కావలి, మే 11 ప్రభాతవార్త :** పట్టణంలో వైసిపికి కంచుకోట అయిన వెంకటపురంలోని 35, 36 వార్డులోని వైసిపి నాయకులు, కార్యకర్తలు యువత సోమవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరడం జరిగింది. వీరందరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. 35వార్డు యువ నాయకులు దామ మల్లికార్జునరావు, ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏంటో వైకుంఠపురం ప్రజలకు గుర్తిండేలా చేశామని గత పాలకుల హయాంలో ఏం చేశారో అనేది ప్రజలు గుర్తుపెట్టుకొని ఉన్నరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ది జరుగుతోందన్నారు. అభివృద్దిని గుర్తించి పార్టీలో చేరారని ఎంతమంది పార్టీలోకి వచ్చిన ఆహ్వానిస్తామని తెలిపారు. అనపగుంట నీరు ఇండ్లలోకి చేరుతుంటే 38వార్డులో 40లక్షలతో సిసి రోడ్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రొరెస్టు ప్రాంత ప్రజలకు రూ.33లక్షల నిధులు ఖర్చు పెట్టామని తెలిపారు. రానున్నరోజుల్లో వైకుంఠపురం రూపురేఖలు మారు స్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిశోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, సోమశిల మాజీ ఛైర్మెన్ కండ్లకుంట మదుబాబునాయుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గురుకులం విద్యార్థులకు సోమిరెడ్డి అభినందన

### పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు నగదు ప్రోత్సాహకాలతో పాటు సత్కారం



వెంకటాచలం **మే 11 ప్రభాతవార్త** మండలం యర్రగుంట లోని మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలో పదో తరగతి మొదటి బ్యాచ్ లోనే అత్యుత్తమ ఫలితాలు ఎం. అజయ్ కుమార్(546), కె.దర్శక్ రెడ్డి(527),డి.రవి తేజ (524) మా ర్కులు పొందడంతో అభినందించిన సర్వేపల్లిశాస నసభ్యు లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు వేదాయపాళెం కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో విద్యా ర్థులతో పాటు ప్రిన్సిపల్ షరీఫ్, తల్లి దండ్రులకు సత్కారం బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష